# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## అభా కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త:** జిల్లాలో ఇంకా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో నవంబర్ 15వ తేదీ వరకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభా కార్డుల జనరేషన్ ప్రక్రియను ఇంకా వేగవంతం చేసి పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో ఇంకా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో నవంబర్ 15వ తేదీ వరకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా డెంగ్యూ పరీక్షలను కూడా కొనసాగించాలని సూచించారు. ఏఎన్ఎంలతో ఎన్సిడి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని కూడా జిల్లాలో ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంసీహెచ్‌లో ప్రెజర్ ఆక్సిజన్, ఇంక్యుబేటర్ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు సాయినాథ్ రెడ్డి, రామచంద్రరావు, మెడికల్ సమావేశానికి హాజరైన అధికారులు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

### మత్స్యకారుల సంక్షేమం అభివృద్ధి కోసం

## ప్రభుత్వం కృషి చేస్తుంది

### ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి

**నారాయణ పేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డి పల్లి చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే లక్ష 83 వేల చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాకు మత్స్యశాఖ మంత్రి ఉండటం గర్వకారణం. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ముదిరాజుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి రూ.123 కోట్లతో చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించగా 82 ఎంఎం సైజు చేప పిల్లలను విడుదల చేశారని పేర్కొన్నారు. జిల్లాలోని 60 పెద్ద ట్యాంకుల్లో 80 లక్షల చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో చేప పిల్లలు దూర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చేవారని ఇప్పుడు అవి వనపర్తి జిల్లా నుంచి ఉత్పత్తి అవుతున్నాయి అని చెప్పారు. ఎమ్మెల్యే జిల్లాలో రహదారి అభివృద్ధి ధన్వాడ రోడ్ శాంక్షన్ మరియు ముదిరాజ్ భవన్ నిర్మాణం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామని చెప్పారు. 69 జీవో ప్రకారం రెండు పెద్ద రిజర్వాయర్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టులు త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సొసైటీల సభ్యులు ఇన్సూరెన్స్ పొందేలా కృషి చేయాలని కూడా సూచించారు. కృష్ణా,వికారాబాద్ రైల్వే లైన్ వస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, డైరెక్టర్లు డిప్యూటీ డైరెక్టర్ ఖదీర్ అహ్మద్, ఫిషరీస్ జిల్లా అధికారి రహమాన్, ముదిరాజ్ సంఘం నాయకులు కాకర్ల భీమయ్య, పళ్ళ వెంకట్ రాములు, లక్ష్మీ మ్రకాంత్, సంజీవ్, ప్రకాశ్, శ్రీకాంత్, సిరి, కాంగ్రెస్ నాయకులు సలీం, సాయిబాబా, మహమ్మద్ ఖురేషి, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## గుడేబల్లూరు చెక్ పోస్ట్ మూసివేత

- అక్రమ వసూళ్ల ఆరోపణలతో చెక్‌పోస్టుల మూసివేత
- చెక్‌పోస్టులోని బోర్డులు, బారీకేడ్లు, సిగ్నేజ్, రికార్డులు జిల్లా కేంద్రానికి తరలించిన సిబ్బంది



చెక్‌పోస్టును మూసివేస్తున్న దృశ్యం

**కృష్ణ, అక్టోబరు 22 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దులోని కృష్ణ చెక్‌పోస్టును మూసివేయనున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి మేఘా గాంధి ఒక ప్రకటనలో తెలిపారు. చెక్ పోస్టలలోని అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణల కారణంతో రాష్ట్ర సర్కారు అన్ని రవాణా చెక్‌పోస్టులను మూసివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా అక్టోబర్ 22 సాయంత్రం 5 గం.ల నుండి చెక్‌పోస్టులు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. చెక్‌పోస్టుల దగ్గర ఉన్న బోర్డులు, బారికేడ్లు, సిగ్నేజ్, రికార్డులు జిల్లా కేంద్రానికి తరలించినట్లు తెలిపారు.

### సమన్వయంతో బ్రహ్మోత్సవాలను

## విజయవంతం చేద్దాం

- భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- మద్యం, జూదంపై ఉపేక్షించేది లేదు
- ఎమ్మెల్యే జిఎంఆర్, కలెక్టర్ , విజయేంద్ర బోయి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్న చింతకుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జాతర మైదానంలోని కళ్యాణమండపంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులతోసమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామివారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల ద్వారా భక్తులకు ఇబ్బంది జరగకుండా సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలన్నారు.పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి, ఇంజినీరింగ్ శాఖలు, మిషన్ భగీరథ, పంచాయతీ, విద్యుత్, పశు సంవర్థక రెవెన్యూ శాఖ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆయా శాఖలు చేపట్టిన పనులపై సమీక్షి ంచారు. భక్తులకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి భక్తులకు ఎటువంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఆర్అండ్‌బి శాఖ దేవాలయం వద్ద బారికేడింగ్, రోడ్ల ప్యాచ్ వర్క్ ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాన్ వెజ్ దుకాణాల వద్ద ప్లాస్టిక్ కవర్లు, డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసి జంతు వ్యర్థాలు వేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలని ,ఎస్‌పిడి.సిఎల్ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయం, త్రాగు నీరు,టాయిలెట్ లు,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన చోటికి దారి చూపుతూ భక్తులకు తెలిసేలా సైనేజి బోర్డులు ఏర్పాటు చేయాలని దేవస్థాన ఈఓను ఆదేశించారు. లైటింగ్ ఏర్పాట్లు కూడా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉద్దాల రోజున పెద్ద సంఖ్యలో లక్షలాదిగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అందుకు అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు. 9 లక్షల 9 వేల రూపాయల వ్యయంతో గ్రామాల నుండి దేవాలయానికి వెళ్లే 11 లింక్ రోడ్లు పంచాయతీ రాజ్ శాఖ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కోనేరులో నీటిని ఎప్పటికప్పుడు శుభ్ర పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ 24/7 మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆర్‌డిఓ, డిఎస్‌పిలు బ్రహ్మోత్సవాలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేయాలని సూచించారు. పేదల తిరుపతి గా పేరు గాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ స్వామి దర్శనం లభించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆర్‌టిసి అధికారులు దేవస్థానానికి ముఖ్యంగా వారాంతం శని,ఆదివారం రోజుల్లో బస్సులు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్‌టిసి బస్సులు ఆగే ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఘాట్ రోడ్డు పనులు వచ్చే బ్రహ్మోత్సవాల వరకు పూర్తి చేస్తామని తెలిపారు. జాతరలో దొంగ తనాలు, చైన్ స్నాచింగ్‌లు జరగకుండా పోలీస్ శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా అక్టోబర్ 28 న ఉద్దాల ఉత్సవం రోజున విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లా అధికారులు దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎక్సైజ్ అధికారుకు డ్రగ్స్ కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌పి డి.జానకి మాట్లాడుతూ ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ద్వారే అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జాతరలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్‌పి ఎన్.బి.రత్నం, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి మదనేశ్వర్ రెడ్డి, జడ్పీ సిఈఓ వెంకట రెడ్డి, ఆర్‌డిఓ నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కథలప్ప, ప్రశాంత్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మయూర వాహన సేవలో పాల్గొన్న చైర్మన్, ఈవో, భక్తులు

### మయూర వాహనంపై

## ఊరేగిన శ్రీనివాసుడు

**చిన్న చింతకుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారు మయూర వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కొండపై వేద పండితులు వివిధ పూలతో అలంకరించిన పల్లకిలో శ్రీదేవి భూదేవి సమే తుడైన శ్రీనివాసుడు ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అల్లిపూర్ దాసులు పల్లకిని స్వామివారి ప్రధానాలయం నుంచి ఉద్దాల మండపాల వరకు ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తుల గోవింద నామస్మరణతో మాడవీధులు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే కఠిన చర్యలు
- సాంబారు నీళ్ళలాగా ఉండటంతో కలెక్టర్ ఆగ్రహం
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**దేవరకద్ర, అక్టోబరు 22 ప్రభాతవార్త:** విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా నిరక్ష ్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి హెచ్చరించారు. బుధవారం దేవరకద్ర మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణను పరిశీలించి,పాఠశాల ఆవరణ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈఈని ఆదేశించారు. 10వ తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ, ఆహార నాణ్యత ఎలా ఉంది అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్, వంట గదులను, స్టోర్ రూమ్, తనిఖీ చేశారు. కేజీబీవీ స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కూడా – మిగతా4లో..



## లాస్ట్ చాన్స్..

- నేటితో ముగియనున్న మద్యం టెండర్ల గడువు
- బుధవారం ఉమ్మడి జిల్లాలో కేవలం 42 టెండర్లు దాఖలు
- నాలుగు డివిజన్లలో మొత్తం 5230 దరఖాస్తులు
- ఈనెల 27న లక్కీడ్రా

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** మద్యం లైసెన్సు లకు సంబంధించి టెండర్లు వేసేందుకు గురువారంతో గడువు ముగియనున్నది. అయితే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో గత శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంకులు కూడా బంద్ చేయడంతో టెండర్‌దారులు బ్యాంకుల వద్ద ఇబ్బందులు పడ్డారు. ఈనేపథ్యంలో సర్కారు ఈనెల 23వరకు గడువు పెంచగా నేటితో తుది గడువు కూడా – మిగతా4లో..

## రైతుల భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు ప్రత్యేక కృషి చేయాలి

- నవంబర్ 1 నుండి 30 వరకు గ్రామాల వారీగా భూ సమస్యల పరిష్కారం
- రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అన్ని దరఖాస్తులు నవంబర్ 30లోపు పరిష్కారం కావాలి
- రెవెన్యూ అంశాలపై నిర్లిప్తత ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు...
- ప్రతి రోజు ఉదయం 8 గంటలకు గ్రామాల్లో తహసిల్దార్లు...
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల, మంత్రి జూపల్లి కృష్ణారావు





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై రైతుల నుంచి శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను నవంబర్ 1 నుండి తహసిల్దార్లు గ్రామాల్లో సందర్శించి నవంబర్ 30 నాటికి పూర్తిచేయాలని, రెవిన్యూ భూ సమస్యల సమస్యల పరిష్కారానికి తాహసిల్దార్లు ఉదయం 8 గంటలకే గ్రామాల్లో సందర్శించి రెవెన్యూ అంశాలను పరిష్కరించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపి డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి భూ భారతి రైతు సదస్సుల్లో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు ఇనామ్ భూముల పరిష్కారం, రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, తాహసిల్దార్లలతో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భూ భారతి సమస్యల పరిష్కారం కోసం మండలాల వారీగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలపై మండలాల వారీగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకే భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయకుంటే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోతుందని, ప్రజలకు నమ్మకం పెంచేలా రెవెన్యూ అధికారులు సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, ప్రతి సమస్యను పరిష్కారాలకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులు ఆదేశించారు. వాస్తవాలకు భిన్నంగా ఏ అధికారి ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు సమస్యల పరిష్కారానికి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చి 6 మాసాలు పూర్తి కావస్తున్నా ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా ఆశించిన స్థాయిలో రైతులకు పరిష్కారం అందలేదని, సమస్యల పరిష్కారానికి నాగర్ కర్నూలు జిల్లాలో ప్రత్యేకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నవంబర్ 1వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు తహసిల్దార్లు ప్రతిరోజు ఉదయం 8 గంటలకే గ్రామాల్లో సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో గ్రామాల్లోని దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం గా గ్రామాల్లో డప్పు చాటింపు, టాం టాం వేయించాలని, గ్రామంలోని మైకుల ద్వారా ముందస్తు సమాచారం అందజేయాలని,భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తుదారుల ఫోన్ నెంబర్ ఆధారంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటుచేసి ఏ గ్రామానికి ఎప్పుడు వస్తున్నాం అనే విషయాన్ని ప్రతి దరఖాస్తుదారునికి తెలియపరచి సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయిలోనే పూర్తి చేయాలని ఆ విధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని గ్రామాల్లో సందర్శించాలని మంత్రి ఆదేశించారు. నవంబర్ 1వ తేదీ నుండి ఏ గ్రామంలో తాహసిల్దార్లు సందర్శిస్తారనే వివరాలను జిల్లాలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారాన్ని చేరవేయాలని మంత్రి సూచించారు. గ్రామస్థాయిలో రైతులతో నిర్వహించే సమావేశానికి స్థానిక పోలీసులు హాజరయ్యేలా చూడాలని, అక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీకి మంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుండి గ్రామాల్లో సందర్శించి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 15 వ తేదీ నాటికి 50 దరఖాస్తులను పరిష్కరించాలని, నవంబర్ 30 నాటికి రెవెన్యూ సదస్సులో నిర్వహించిన అన్ని దరఖాస్తులను పెండింగ్లో లేకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అటవీ భూములు, దేవాదాయ భూముల పరిష్కారం కోసం రెవెన్యూ, నీటిపారుదల,అటవీశాఖల అధికారులతో – మిగతా4లో..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## ఆర్‌అండ్‌బి రోడ్లకు మహర్దశ

### రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల టౌన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ఆర్‌అండ్‌బిరోడ్లు పునరుద్ధరణ జరుగుతున్నాయని, జిల్లాలోని రహదారులకు మహర్దశ వచ్చినట్లు ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి రూ.316.45కోట్లు మంజూరు అయ్యాయని వారు తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.10వేలకోట్ల రూపాయలతో 6,000కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్ధరణకు గురువారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా గద్వాలనియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల – మిగతా4లో..



శ్రీకురుమతి స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

**మహబూబ్‌నగర్ (చిన్న చింతకుంట) అక్టోబరు22 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆవాహిత దేవత పూజ, ధ్వజారోహణం, బేరి పూజ, అష్టోత్తర శతకలాభిషేకం పూజలు వేద పండితులు శాస్త్రకంగా నిర్వహించారు. శ్రీకురుమతి స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు అత్యంత వైభవంగా జరిపించారు. కొండపై గల స్వామివారి ప్రధానాలయంలో శ్రీదేవి, భూదేవి సమేత గోవిందుడు ఉత్సవ విగ్రహాలను వేద పండితులు ప్రధాన ఆలయంలోకి తీసుకొచ్చారు. అక్కడ ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రోచ్చారణ నడుమ మంగళసూత్రాన్ని స్వామివారికి చూయించి అమ్మవార్ల మెడలో వేద పండితులు వేశారు. అనంతరం ముత్యాల తలంబ్రాలను స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలపై వేతపండితులు పోశారు. స్వామివారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షి ంచిన భక్తులు పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే జీఎంఆర్‌చే లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**భూత్పూర్,అక్టోబర్ 22,ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి(జీఎంఆర్) గురువారం భూత్పూర్ మండలంలో పలు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను ఉదయం 11గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేస్తున్నారని మండల రెవెన్యూ అధికారి కిషన్‌నాయక్ తెలిపారు.ఎమ్మెల్యే జీఎంఆర్ మొత్తం 35మంది లబ్ధిదారు లకు చెక్కుల్ని పంపిణీ చేస్తారని తెలిపారు. కల్యాణలక్ష్మి,షాదీముబారక్ కింద ఒక్కొక్కరికి రు.లక్షా 116లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అమిస్తాపూర్‌కు చెందిన ఎస్టీ మహిళలు నలుగురికి,ఒక మైనార్టీ మహిళ మొత్తం ఐదుగురికి,అన్నాసాగర్‌కు చెందిన ఎస్సీ ఒకరికి,గోప్లాపూర్‌కు చెందిన ఎస్సీ,ఎస్టీ మహిళలు ఒక్కొరి చొప్పున,భూత్పూర్‌కు చెందిన ఒక ఎస్సీ,ఎస్టీలకు ముగ్గురికి,మైనార్టీ మహిళలకు నలుగురికి మొత్తం 8మందికి,కరివెనకు చెందిన ఎస్టీ మహిళలు నలుగురికి,కొత్తమొల్గరకు చెందిన మైనార్టీ మహిళ ఒకరికి,కొత్తూరుకు చెందిన ఇద్దరు ఎస్టీ మహిళలకు,హస్నాపూర్‌కు చెందిన ఎస్టీ,ఎస్సీ మహిళలకు ఒక్కొరి చొప్పున,మద్దిగట్లకు చెందిన ఎస్టీ,మైనార్టీ మహిళ ఒక్కొరి చొప్పున, రావులపల్లికి చెందిన మైనార్టీ మహిళ ఒకరికి,పోతులమడుగుకు చెందిన నలుగురు ఎస్సీ మహిళలకు,తాటిపర్తికి చెందిన ఇద్దరు మైనార్టీ మహిళలకు,వెల్కిచర్లకు చెందిన ఒక ఎస్సీ మహిళ మొత్తం 9ఎస్సీ,16ఎస్టీ,10మైనార్టీ మొత్తం 35మంది లబ్ధిదారులకు రు.35లక్షల 4వేల 60ల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తహసిల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

**నర్వ, అక్టోబర్22 ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నర్వ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయా మండలాల ఎస్సైలు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను పోలీస్ స్టేషన్లకు ఆహ్వానించి పోలీస్ స్టేషన్లో ఏ విధంగా పని జరుగుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్‌లో ఏ విధంగా చేసుకుంటారు. పోలీస్ చట్టాలపై, ట్రాఫిక్ చట్టాలపై, దొంగతనాలు జరగకుండా రాత్రి వేళలో పగటి వేళలో పెట్రోలింగ్, బిట్ డ్యూటీలు మహిళల రక్షణ కొరకు షీ టీం పోలీసుల పనితీరు, భరోసాసెంటర్ గురించి తదితరఅంశాలను ప్రాక్టికల్‌గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే విద్యార్థుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ ఇన్చార్జ్ ఎస్సై సురేష్, మరికల్ ఎస్ఐ రాము, దామరగిద్ద ఎస్సై రాజు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, కోస్గి ఎస్సై బాలరాజు, మాగనూరు ఏఎస్సై మన్నన్, పోలీసు సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## కోడ్గల్ యాదయ్యకు సన్మానం



యాదయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**జడ్చర్ల అక్టోబర్22,ప్రభాతవార్త:** కోడ్గల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి కొడుగల్ యాదయ్య పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు సన్మానించారు. కొడుగల్ పాఠశాలలో చదివిన యాదయ్యకు డాక్టరేట్ రావడంతో బుధవారం పాఠశాలలో విద్యార్థులు ఘన స్వాగతం పలికిపులమాలలతో శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతు తమ పాఠశాలలో చదువుకొని డాక్టరేట్ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సన్మానించిన హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు తాహేర్, నాయకులు ఇంతియాజ్ ఖాన్. డిప్యూటీ సర్పంచులు పాండు, మోహన్ నాయక్,వెంకటస్వామిగౌడ్, శంకర్ నాయక్, రాజులింగం, రఘురాములు తదితరులు ఉన్నారు.

## పత్తి కొనుగోళ్లు ప్రారంభం



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి

**జడ్చర్ల అక్టోబర్22,ప్రభాతవార్త:** శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు బాదేపల్లి వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈమేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, వ్యవసాయ పాలకమండలి డైరెక్టర్లు కాజాలిముద్దీన్, చింతకుంట లక్ష్మణ్, వనం కృష్ణయ్య, సునీల్,రాజు నాయక్,బంగారయ్య, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిత్యానందం,శివకుమార్, డి.శ్రీను, జనార్దన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మీనాహజొద్దీన్, వైస్ ప్రెసిడెంట్ చాగంటి రఘు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి గారు, తుంగ రఘు, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములు

**లింగాల, అక్టోబరు 22 ప్రభాతవార్త:** లింగాల మండల కేంద్రంలోని శ్రీ అభినవవీరమణికంఠ ఆలయంలో గురుస్వాములు రామచంద్రయ్య, శ్రీనివాసులు,గోపినాయక్, రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ చేపట్టారు. బుధవారం 30 మంది అయ్యప్ప మాలధారణ చేపట్టారు. మాలధారణ ధరించిన స్వాములకు 41 రోజుల పాటు పాటించవలసిన నియమాల గురించి గురుస్వాములు, స్వాములకు వివరించారు.

# కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరం

■ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

**ఊట్కూర్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు ఒక వరమ నిరాష్ట్ర పశుసంవర్ధక, డైరీడెవలప్మెంట్, మత్స్య, యువజన, క్రీడలశాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం సాయంత్రం ఊట్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన 208 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ, పేదరికం కారణంగా ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేని తల్లిదండ్రులకు ఈ పథకం ఎంతో అండగా నిలుస్తోంది. కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆసరా, భరోసా కల్పిస్తోంది" అని తెలిపారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేదింటి ఆడబిడ్డకు ఒక లక్షా పదకొండు వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చింత రవి, రెవెన్యూ అధికారులు, ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి డా.వాకిటి శ్రీహరి

## 234 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మక్తల్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం లాంటిదని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. అంతకు ముందు మండలం వ్యవసాయ కార్యాలయం వద్ద మండల పరిధిలోని చిన్న గోప్లాపూర్‌కు చెందిన 25 మంది రైతులకు ఉచిత వేరుశనగ విత్తనాలను మంత్రి వాకిటి శ్రీహరి అందజేశారు. పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద 234 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లకు ఎంతో ఆసరాగా ఉంటుం దన్నారు. పేదరికం కారణంగా ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేని తల్లిదం డ్రులకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి పేదింటి ఆడబిడ్డకు ఈ పథకం కింద ఒక లక్ష 116 రూపా యలు ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 3 వేలకు పైగా మందికి కళ్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్‌డిఓ రామచంద్రనాయక్, డిటి పుష్పలత, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు, మాజీ జెడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలవ్యవసాయ అధికారిమిథున్ చక్రవర్తి,ఏఈవోలు పాల్గొన్నారు.

## సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

**నారాయణ పేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించామని తెలిపారు. పత్తి క్వింటాలుకు రూ.8,110 కనీస మద్దతు ధర అందించబడు తుందని చెప్పారు. రైతులు బారులు తీరకుండా సౌకర్యంగా పత్తి అమ్ముకు



నేందుకు కిసాన్ యాప్ ప్రారంభించామని ఈ యాప్ ద్వారా రైతులు కొనుగోలు సమయాన్ని ముందుగానే బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. రైతులకు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్, వివిధ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. జిల్లా రైతుల కృషిని మంత్రి శ్రీహరి అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అమరచింత అక్టోబర్ 22, ప్రభాతవార్త :** అమరచింత, ఆత్మకూరు మున్సిపాలిటీల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్ తీసుకుని గ్రౌండింగ్ చేయని లబ్ధిదారులతో వేగంగా గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ అమరచింత మున్సిపల్ కార్యాలయంలో అమరచింత, ఆత్మకూరు పురపాలక అధికారులతో ఇంకా గ్రౌండింగ్ చేయకుండా పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల అంశంపై సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాటాడుతూ అమరచింత, ఆత్మకూరు మున్సిపాలిటీల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్ తీసుకుని గ్రౌండింగ్ చేయని లబ్ధిదారులతో వేగంగా గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో పెండింగ్ వాటిలో 50ఇండ్లు గ్రౌండింగ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశం అని వివరించి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఇదివరకే ఇలా నిర్మాణాలు ప్రారంభించి పేమెంట్లు పొందిన లబ్ధిదారులతో మాట్లాడించాలన్నారు. అదేవిధంగా మండలాల పరిధిలో ఎంపీడీవోలు సైతం ఇళ్ల నిర్మాణాలు వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లబ్ధిదారులను పిలిచి మీటింగ్ ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశం గురించి తెలియజేసి ప్రోత్సహించాలని చెప్పారు.ఇందిరా మహిళల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంలో ఇసుక ఇబ్బందులు లేకుండా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమానికి ఇన్చార్జిలు హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం



వ్యవసాయ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామ రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మండల స్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణకార్యక్రమానికి కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమానికి వచ్చిన కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు, ఆపరేటర్ల అటెండెన్స్‌ను కలెక్టర్ పరిశీలించారు.చాలావరకు పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ఆపరేటర్లు శిక్షణ కార్యక్రమానికి హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శిక్షణ కార్యక్రమానికి రాకపోతే ధాన్యం కొనుగోలు ఎలా చేపడతారని అసహనం వ్యక్తం చేశారు. శిక్షణ కార్యక్రమానికి పిఎసిఎస్ ల ఇన్చార్జిలను రప్పించడంలో విఫలమైన సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు, పాక్స్ సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. అందరూ ఇన్చార్జిలను, ఆపరేటర్లను తప్పనిసరిగా పిలిపించి మళ్లీ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డిఈ విటోబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులుగౌడ్, జిల్లా సహకార శాఖ అధికారిని రాణి, పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, తహసీల్దార్ లు చాంద్‌పాషా,రవికుమార్, మున్సిపల్‌కమిషనర్లు శశిధర్, నాగరాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్

**వనపర్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం రైతు వేదికలో, మదనాపూర్ రైతు వేదికల్లో వేర్వేరుగా వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ 2025,26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు.ధాన్యం కొనుగోలు చేసినవెంటనే నిర్దేశించిన మిల్లులకు తరలించాలని చెప్పారు. గన్నీ బ్యాగులు సరిపడినన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డిఎం జగన్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి ఉత్సవాలు

**దామరగిద్ద, అక్టోబరు 22 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని గట్రెడ్డి పల్లి గ్రామంలో ఏటా దీపావళి తరువాత వచ్చే పాడ్యమి రోజున జరిగే ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు బుధవారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు స్వామి వారిని పురవీధుల గుండా మంగళ హరతులతో, బాజా బజాంత్రీలతో ,డప్పుల మోతలతో గ్రామస్థులంతా కలిసి ఊరేగింపు చేశారు. అనంతరం ఊరి చివరన ఉన్న బావిదగ్గర నుండి జల్ది బిందె ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి స్వామి ఎత్తుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ యువకుడు కె.సురేష్ కుమార్ కుటుంబ సభ్యులుస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఎంతో దేదీప్యమానంగా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు అందజేశారు.అలాగే రాత్రి రెట్టపట్ల కార్యక్రమంతో స్వామివారి ఉత్సవాలు ముగిశాయని గ్రామపెద్దలుతెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, లోకుర్తి గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మల్రెడ్డిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపించాలి

**నారాయణపేట టౌన్, అక్టోబరు 22 ప్రభాతవార్త :** మల్‌రెడ్డి పల్లి గ్రామానికి ఆర్టిసి బస్సు నడిపించాలని కోరుతూ బుధవారం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ ఆధ్వర్యంలో నారాయణపేట డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ దామరగిద్ద మండలంలోని మల్ రెడ్డిపల్లి, లోకుర్తి గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడిపించాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆర్టీసీ డిఎం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా బస్సు బంద్ చేయడంతో దామరగిద్ద, నారాయణపేటకు చదువుకోడానికి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నదన్నారు.రోజు కాలినడకన నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దీని కారణంగా పాఠశాలలకు సమయానికి చేరుకోలేక పోతున్నామన్నారు. ఒకటి రెండు క్లాసులు అయిపోయిన తర్వాత కాలేజీలకు స్కూళ్లకు చేరుకుంటున్న పరిస్థితి ఉన్నదన్నారు. ఈ విషయాన్ని డిఎం వివరించగా రోడ్డులకు ఇరువైపులా ఉన్న చెట్ల వల్ల బస్సులు డ్యామేజ్ అవుతున్న పరిస్థితి ఉన్నది. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. యధావిధిగా బస్సులను నడిపిస్తామని డిఎం విద్యార్థి సంఘంనాయకులకు,విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి మహేష్, నాయకులు నరేష్, కార్తీక్, శ్రీశాంత్, శిరీష, అనిత, అపర్ణ, నవిత తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## లాస్ట్ చాన్స్..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ముగియనున్నది. ఈనెల 27న (సోమవారం) లక్కీ డ్రా తీయనున్నారు. ఆదివారం సెలవు దినం, సోమవారం దీపావళి పండుగ సందర్భంగా రెండురోజులు దరఖాస్తులు స్వీకరించలేదు. మంగళవారం కూడా కొందరు సెంటమెంట్ కారణంగా దాదాపుగా టెండర్లు దాఖలు చేయలేదు. బుధవారం ఉమ్మడి జిల్లాలోని నాలుగు డివిజన్లలో 42టెండర్లు దాఖలు కాగా మొత్తంగా 5230 దరఖాస్తులు అందాయి. మహబూబ్నగర్ డివిజన్ పరిధిలోని మహబూబ్నగర్ నారాయణపేట జిల్లాలకు సంబంధించి 2383టెండర్లు దాఖలు అయినట్లు డిపిఈవో సుధాకర్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం నాలుగు డివిజన్లు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,గద్వాల ఉన్నాయి.జడ్చర్ల,కోస్గి, మహబూబ్‌నగర్, నారాయణపేట,అచ్చంపేట, కల్వకుర్తి,కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, తెలకపల్లి,ఆత్మకూరు, కొత్తకోట, వనపర్తి, అలంపూర్, గద్వాల కలిపి 14 సర్కిళ్లున్నాయి. గద్వాల జిల్లాలో 34 మద్యం దుకాణాలు, నాగర్‌కర్నూల్67, వనపర్తి 36, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లా డివిజన్లు కలిపి 90 మద్యం దుకాణాలు ఉన్నాయి.

**నాలుగు ఎక్సైజ్ డివిజన్లలో దాఖలైన టెండర్ల వివరాలు**

| జిల్లా | బుధవారం | మొత్తం |
|---|---|---|
| మహబూబ్‌నగర్ (నారాయణపేట) | 21 | 2383 |
| వనపర్తి | 6 | 682 |
| జోగుళాంబ గద్వాల | 5 | 728 |
| నాగర్‌కర్నూల్ | 10 | 1437 |
| మొత్తం | 42 | 5230 |

## ఆర్ అండ్ బి రోడ్లకు మహర్దశ

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పునరుద్ధరణకు రూ .316.45 కోట్ల నిధులు మంజూరనట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోన ఎరిగెర అయిజ, అలంపూర్ రోడ్(బల్గెర, మిట్టదొడ్డి, తుమ్మలపల్లి) రూ.9.61 కోట్లు, గద్వాల్ రంగాపూర్ రోడ్డు గద్వాల, జమ్మిచేడు, పూడూర్లు రోడ్, వీరాపురం,పుటాన్‌పల్లి,అనంతపురం గ్రామాల రోడ్లకు రూ.39.84 కోట్లు, గద్వాల రాయచూర్ రహదారి రూ.74.29 కోట్లు, గద్వాల అయిజ రోడ్డు రూ.24.32కోట్ల, బల్గెర మాచర్ల రోడ్డు రూ.1.5 కోట్లు, గట్టు మాచర్ల రోడ్డు (20/2 నుండి 25/3) రూ.12.80 కోట్లు, మొత్తం రూ.162.45 కోట్లు మంజూరయ్యాయి అని తెలిపారు. అదే విధంగా హ్యామ్ ద్వారా గద్వాల్ నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.154కోట్ల నిధులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జమ్ములమ్మ ఆలయ కమిటి చైర్మన్ వెంకట్రాములు, మాజీ జడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి,నాయకులు బీరెల్లి రాధాకృష్ణారెడ్డి, శేఖర్, నాగులుయాదవ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పరిశీలించారు. సాంబార్లో సొరకాయ, క్యారెట్ లేకుండా, నీళ్లలాగా చేయడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ కమిటీ ప్రతిరోజు పరిశీలించాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంఅందించాలని ఆదేశించారు.మెనూ పాటించకుండా నాణ్యమైన భోజనం అందించక నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అధికారులు, కస్తూర్బా ప్రిన్సిపల్ అనురాధ పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు ప్రత్యేక కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మంత్రి కులంకషంగా చర్చించారు. అచ్చంపేట కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ రెవెన్యూ సమస్యలను, కోట్ర గ్రామంలో 4 లైన్లరహదారి భూసేకరణ సమస్యలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి ఆయా శాఖల అధికారులను సమస్యల పరిష్కారానికి పూర్తిగా తిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి సూచనల మేరకు జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రెవెన్యూ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి సూచనల ప్రకారం నవంబర్ 30వ తేదీ నాటికి దరఖాస్తులన్నీ శాశ్వత పరిష్కారానికి తాహసిల్దార్లు, ఆర్డీవోలు కృషిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా రెవెన్యూఅధికారులు గ్రామస్థాయి రెవెన్యూ అధికారులను భాగ్యస్వామ్యం చేసి దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం ఆర్డీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## బాలికలు చదువులో రాణించాలి

### ఎస్వీఎస్ ప్రాజెక్ట్ సంస్థ ఎండి సుబ్బారావు

**లింగాల, అక్టోబరు 22 ప్రభాతవార్త:** బాలికలు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని ఎస్వీఎస్ ప్రాజెక్టు సంస్థ ఎండి సుబ్బారావు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎస్వీఎస్ ప్రాజెక్ట్ ఆర్థిక సహాయంతో నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్దీనీలు చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి పాఠశాలలో రూ.2.60విలువ గల పుస్తకాలు,ర్యాకులు అందజేయడంతో పాటు 45 విద్యార్థీనీలకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థినిలు ప్రతి రోజూ గ్రంథాలయ సేవలను ఉపయోగించుకోవాలని, విజ్ఞానాన్ని పెంచుకోవడానికి రకరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా సంస్థ ద్వారా బల్మూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం 45 మంచి విద్యార్థినిలకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమిటీ సభ్యులు విజయకుమారి, అరణ్య, నైస్ ఫౌండేషన్ అధినేత పూర్ణచందర్ రావు, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్ఓ శారద, ఆర్డిటి టీంలీడర్‌రాధ, పాఠశాలఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌కు సన్మానం

**కృష్ణ, అక్టోబరు 22 ప్రభాతవార్త:** కృష్ణ మండలం మార్గదర్శి ఇంగ్లీష్ మీడియం స్కూల్ గుడెబల్లూరులో పూర్వ విద్యార్థి అయిన పంతిగి చంద్రశేఖర్ గ్రూప్2 ఫలితాలలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఏఎస్ఓ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగానికి నియామకమైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భీమిరెడ్డి మాట్లాడుతూ పంతిగి చంద్రశేఖర్ చిన్నప్పటి నుండి చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాడని, అతడు చదువుపై పెట్టిన నిరంతర కృషి పట్టుదల ఫలితమే ఈరోజు ఏఎస్ఓలో నియామక పత్రాన్ని అందుకోగలిగాడన్నారు. గుడేబల్లూరు గ్రామానికి గొప్ప పేరు తీసుకువచ్చినందుకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రశేఖర్ పై ప్రశంశల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.